7.1.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 1, విడిప్రతి: రు. 2.00 లు

Regd. No. HNL. 18

# జమీన్ రైతు

జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి, స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

నోరూరించే ఆంధ్రా భోజనానికి
హోటల్ నాగార్జున
పాండీబజారు-టి.నగర్., మద్రాసు-17.
Phone 445239

## నెల్లూరు జన సముద్రమయ్యేట్లుంది!

# ...ప్పు ఎడూ చూడలేదు, ఇక చూడబోము!

తెలుగుదేశం మహిళా సదస్సు ...ల్లి బ్రహ్మాండంగా జరుగు...యి. ఎంత బ్రహ్మాండం అంటే, ... ముందెప్పుడూ మనం ...ంత ఘనంగా అన్నమాట. ...రంలో లేని పార్టీ, ఇంత పెద్ద ...లో సభలు, సమావేశాలు ...ు చేయడమంటే కష్టమే. ...తా పైసలుండవు; ఇచ్చే ...దరు; చేతికంది వచ్చే ...త్రలు కన్పించరు; అధికారులూ ...

నాయకురాళ్లుండి నారు కాని, అవి అటు పోగానే వారిటు పెట్టె బేడా సర్దుకొని వెళ్లిపోయారు. పదవుల్లో వున్నప్పుడూ వారు పతిచాటు పడతులే కదా! మహిళా రిజర్వేషన్ పుణ్యమా అని వారిని అనాదు సింగారించి కుర్చీల్లో కూర్చొబెట్టారు; జి.ప్ర.ప. సమావేశాల్లో కూడా మల్లెపూల దండలు కట్టుకుంటూ కాలక్షేపం చేసేవారు పాపం, ఏమీ తోచక!

> మహిళా సదస్సు నభూతో నభవిష్యతి!

ఉద్దేశ్యంతో దాన్ని విప్పి భద్రంగా దాచిపెట్టారట. 40 అడుగుల పొడుగు, 25 అడుగుల వెడల్పు, 9 అడుగుల ఎత్తు, 9 టన్నుల బరువు కలిగిన విశాలమైన వేదిక ఇది. ఒకేసారి వందమంది నిలబడినా కదలదు, మెదలదు. మొదటి అంతస్తంత ఎత్తువుంది కాబట్టి, ఎంత దూరంలో వుండే వారికైనా స్టేజి పై వుండే వారు స్పష్టంగా కన్పడతారు. విడివిడి

రెండు వైపులా మెట్లుంటాయి. మూడు ప్రక్కలా పూలతో తెరలు కడతారు. ఇందుకోసం బెంగుళూరు నుంచి పూలు తెప్పిస్తున్నారు. ఆరు రకాల పూల్ని ఇందుకోసం ఎంపిక చేశారట.

సదస్సులో విశేష ఆకర్షణ - విద్యుద్దీపాలంకరణ! సంపన్నుల ఇంటి పెళ్లికి కళ్యాణ మండపాన్ని అలంకరించినట్లు అలంకరించ బోతున్నారు. 16 ఎకరాల సువిశాల స్టేడియపు ప్రాంగణమంతా

> **సదస్సు**
>
> ...సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుంది; ఆడవాళ్లకు ...బ్బంది లేకుండా చీకటి పడడానికి ముందే ...గంటలకు పూర్తవుతుంది!

> **ప్రదర్శన**
>
> ఒంటిగంటకు నర్తకి సెంటర్ నుండి మొదలౌతుంది; ఆత్మకూరు బస్టాండు, గాంధీబొమ్మ, విఆర్‌సిల మీదుగా ఎసి స్టేడియం చేరుతుంది.





ఎసి స్టేడియంలో ముస్తాబౌతున్న మహిళా సదస్సు వేదిక, జనం చెవులు చిల్లులు పొడవడానికి రెడీ అవుతున్న మైకుల రాశి

...ంచరు; ప్రభుత్వ యంత్రాంగం ...పట్టనట్లు వుంటుంది. అయితే ...శాత్తు అధికారంలోకి ...న్న పార్టీ అనే ముద్ర పడడం ...లుగుదేశం అంతటి సమస్యను ...వడం లేదు. నిధుల సంగతి ...దు కాని, నిర్వహణలో లోటు ...కన్పించడం లేదు.

...పేరుకు మహిళా సదస్సు అనే ...చిత్రమంతా మగనాయకులదే! ... కూడా సదస్సు ఏర్పాట్లలో ... చీరలు కన్పించడం లేదు. ...లు మాత్రం ఏమి చేస్తారు? ...ంతా వెతికినా, దుర్భిణీ వేసి ... వ్రేళ్ల మీద లెక్క ...పెంత మంది మహిళా ...లూ లేరు. డాక్టర్ ...పణమ్మ వంటి వారు ...్. ఐదుగురో వున్నారంతే. ...లున్నప్పుడు తెలుగు మహిళా

## మహిళలు మాత్రం ఎక్కడా లేరు!

ఆటువంటి తెలుగు మహిళలను సభ ఏర్పాటు చేయడం లేదని అడిగే వారెవరైనా వుంటే, వారిని మూర్ఖుల క్రింద జమ కట్టాలి!

సదస్సు నిర్వహణా బరువులో జిల్లా అధ్యక్షుడు శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి ఒక్కడూ ఒక సగం; మిగిలిన సగంలో శ్రీ డేగా నారసింహా రెడ్డి, రమేష్ రెడ్డిలు చెరి సగం భరిస్తున్నారు. చంద్రమోహన రెడ్డికిది నిజంగా సువర్ణావకాశం. ఏడాది క్రితం నాకు వద్దంటే నాకు వద్దని తుపాకి శబ్దానికి కాకుల్లా నాయకులందరూ పరుగెత్తుకొని పారిపోతుంటే, జిల్లా అధ్యక్ష పదవి అనబడే ముళ్ల కిరీటాన్ని తననెత్తిన పెట్టుకోవడం చంద్రమోహన రెడ్డికి బాగానే లాభించింది. ఇప్పుడది స్వర్ణమకుటంగా కన్పిస్తోంది. లక్షకు పై బడిన జనం సమక్షంలో అన్నగారి సరసన నిలబడే అవకాశం దొరికింది. అందుకు తగినట్లే వళ్లు విరుచుకొని పనిచేస్తున్నాడు చంద్రమోహన రెడ్డి. అన్ని ఏర్పాట్లకూ ఆయన సమన్వయ కర్త అట. డేగా నారసింహా రెడ్డి గారు స్టేడియంలో పనులు చూస్తున్నారు. స్వంత కాంట్రాక్టు పనుల దగ్గరైనా అంత ఓపిగ్గా నిలబడి వుంటారో లేదో తెలియదు గాని, స్టేజి దగ్గర మాత్రం కాళ్లకు ఫెవికాల్ పూసుకొన్న వాడివలె అతుక్క పోయి వున్నారు. కటౌట్లు, బ్యానర్ల అలంకరణ డ్యూటీ రమేష్ రెడ్డిది - అది ఆయనకు ప్రీతిపాత్రమైన కార్యక్రమం. కటౌట్ల రూపకల్పనలో మరీ రెచ్చి పోయి పనిచేస్తున్నాడు.

సదస్సు ఏర్పాట్లు వర్ణించాలంటే చాలా ఓపిక కావాలి. స్టేజి హైదరాబాదు నుంచి దిగుమతైంది. దీనికి పదేళ్ల చరిత్ర వుందట. 1983 లో విజయవాడలో జరిగిన తొలి మహానాడు కోసం దీన్ని తయారు చేశారట. కలిసొచ్చిందని

భాగాలుగా గండిపేట నుంచి లారీల్లో దిగిన ఈ వేదికను పునర్నిర్మించడానికి 20 మంది అనుభవజ్ఞులైన పనివాళ్లు నాలుగు రోజుల నుంచి రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు - రేపు సాయంత్రానికి అది రెడీ.

స్టేజి మీద వీడియో కెమెరాకు, 35 ఎం.ఎం. సినిమా షూటింగుకు స్పెషల్ స్టాండ్లున్నాయి. స్టేజి మీద చీకటి నీడ పడకుండా దేదీప్య మానంగా కన్పించేట్లు చేసే లైట్లున్నాయి. కెమెరా మెన్‌లు, ఫోటోగ్రాఫర్లు జనానికి అడ్డం నిలబడకుండా తమ పనిచేసుకోవచ్చు. స్టేజి పైకి ఎక్కడానికి, దిగడానికి

పట్టపగలుగా మారేటట్లు చేయడానికి వెయ్యి ఓల్టుల ఫ్లడ్ ల్యాంపులు 125; 500 ఓల్టుల ఫ్యాడ్ ల్యాంప్స్ మరొక 125 వాడుతున్నారు. స్టేడియం చుట్టూ ఎన్టీఆర్, లక్ష్మీపార్వతిల కటౌట్లు, పార్టీ గుర్తులు రంగు రంగుల విద్యుద్దీపాలతో ఏర్పాటు చేస్తున్నారు. 110 అడుగుల ఎత్తున కరంట్ దీపాలతో శంఖం పూదే కృష్ణుడి వేషంలో ఎన్టీఆర్ కటౌట్ నెలకొల్పుతున్నారు.

ఆ ఒక్క రాత్రి ఆ స్టేడియంలో కాలబోయే విద్యుత్‌తో సగం నెల్లూరులో దీపాలు వెలిగించ వచ్చు. ఎపిఎస్ఇబి స్పెషల్‌గా తాత్కాలికంగా ఒక 100 కెవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నది; తక్కిన - కరెంట్ కోసం బాడుగ జనరేటర్లు తెప్పిస్తున్నారు.

కొరవ 12 పేజీలో

> ...అర్చీలతో నింపేస్తున్నారు; రోడ్డును ...రాసేనం చేస్తున్నారు!
>
> ఆ ఒక్కరాత్రి కాలే కరెంట్‌తో సగం నెల్లూరులో దీపాలు వెలిగించవచ్చు
>
> ...నగరమంతా మైకులు పెట్టడంతో చెవుల ...తుప్పు వదలిపోతుంది!

> * డేగా, చంద్రమోహన్, రమేష్‌రెడ్డిల త్రయానిదే కార్యభారమంతా!
> * అన్ని లక్షలు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పే వారెవరూ లేరు!
> * లక్షకు పై బడి జనం వస్తారని అంచనా!

ముఖ్యమంత్రి ముందుచూపుతో జాగ్రత్త పడ్డారు!

# మండలాల జోలికి వెళ్తే కమండలమే!

రాష్ట్రంలో మండల వ్యవస్థను యథావిధిగా కొనసాగించాలని ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి నిర్ణయించి కాంగ్రెస్ పార్టీని పెద్ద ప్రమాదం నుంచి కాపాడారు. పంచాయితీ రాజ్ వ్యవస్థలో మార్పుల కోసం నియమించిన మంత్రి వర్గ ఉపసంఘం మండలాలను రద్దు చేసి వాటి స్థానంలో పూర్వపు సమితుల్ని పెట్టాలని సిఫార్సు చేసింది. అయితే మరో ఏడాదిలో ఎన్నికల బరిలో దిగాల్సి వున్నందు వల్ల మండలాల నుంచే వ్యతిరేకిస్తోంది. "మండలాలు రామారావు కమండలాలు" అంటూ కాంగ్రెస్ నాయకులు అప్పట్లో చెప్పి పాడిచారు కూడా. అయితే మండలాల ఏర్పాటు వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన వికేంద్రీకరించ బడింది.

చిన్నా చితకా పనులకు మైళ్ల దూరం వెళ్లి సమితుల పంచన వేచి వుండే పరిస్థితి తప్పి పోయింది. మండలాల సరిహద్దుల నిర్ణయం, నిర్వహణలో లోపాలున్నప్పటికి పార్టీకి జీవం పోశారని కితాబు ఇచ్చారు. మండలాల కంటే సమితులే మంచివి. 1959 నుంచి సర్పంచ్‌గా వుండి చెబుతున్న మాట ఇది. అయితే మండలాల పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా పోవటం మంచిది కాదని ఆయన అన్నారు. జిల్లా సెంట్రల్ బ్యాంకుల్లో కోఆప్షన్ పెట్టి గత ముఖ్యమంత్రి కాంగ్రెస్ వాళ్లను గట్టెక్కించిన మాదిరి గానే సమితులు,

మంత్రి రవీంద్ర రెడ్డి, వై.ఎస్. వర్గీయులైన ఇతర ఎమ్మెల్యేలు హాజరైనప్పటికి సమావేశం ప్రశాంతంగా ముగిసింది. సమావేశం ప్రారంభం కావటానికి ముందుగా సి.ఎల్.పి. కార్యదర్శి కోదండ రెడ్డి లేచి ప్రస్తుత సమావేశం పంచాయితీ రాజ్ బిల్లు చర్చకే పరిమితమని చెప్పటంతో రవీంద్ర రెడ్డి లేచి బయటకు వెళ్లి పోయారు. దానితో అసమ్మతి గొడవ లేకుండానే సమావేశం ముగిసింది.

| జమీన్‌రైతు | |
|---|---|
| సంవత్సర చందా | రూ. 100/- |
| అర్ధ సంవత్సర చందా | రూ. 50/- |
| విడిప్రతి రూ. 2.00 | |

# సిఎంకు సివి ప్రశంస!

జోలికి పోయి చేతులు కాల్చుకోవడం మంచిది కాదని సోమవారం అసెంబ్లీ ఆవరణలో జరిగిన కాంగ్రెస్ శాసన సభాపక్షం (సిఎల్పి) సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు హెచ్చరించారు. మండలాలు మంచివైనా చెడ్డవైనా ప్రస్తుతం గ్రామాల్లో పాతుకు పోయాయి. వాటిని ఊడబెరికి గ్రామీణ ప్రజల మనోభావాల్ని దెబ్బ తీస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మాకలు చెల్లి పోతాయని ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగుదేశం హయాంలో ఆర్భాటంగా ప్రవేశ పెట్టిన మండలాలను కాంగ్రెస్ పార్టీ మొదటి గ్రామీణ ప్రజలు వాటి పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ పరిస్థితుల్లో మండలాల జోలికి పోరాదని నిర్ణయించడం ముఖ్యమంత్రి ఎన్నికల దూరదృష్టిని చాటుతోంది.

## సిఎంకు సివి ప్రశంస

మండలాలను కొనసాగించాలని నిర్ణయించి నందుకు ప్రభుత్వ విప్ సివి శేషారెడ్డి ముఖ్యమంత్రిని అభినందించారు. సి.ఎల్.పి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలాలు కొనసాగించి ముఖ్యమంత్రి మండలాలు, జిల్లా ప్రజాపరిషత్తుల్లో కోఆప్షన్ మంత్రం ఉపయోగించి కాంగ్రెస్ వాళ్లకు అధికారం కట్టబెట్టాలని సి.వి. కోరారు.

ప్రతి పంచాయితీ, మండలాల్లో, జిల్లా ప్రజాపరిషత్తుల్లో కాంగ్రెస్ వాళ్లు అధికారంలో వుంటే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కష్టం కాదని ఆయన చెప్పారు.

## సిఎల్పిలో అసమ్మతి గప్‌చిప్

సి.ఎల్.పి. సమావేశానికి మాజీ



20% తగ్గింపు
సంక్రాంతి కానుకగా
గొప్ప తగ్గింపు
27-12-93నుండి
15-1-94 వరకు
మాత్రమే
నిర్ణయించిన
జెంట్స్‌రెడీమేడ్స్‌పై
20% డిస్కౌంట్
తో పాటు విమల్ డిస్కౌంట్
కార్డుపై 10% డిస్కౌంట్
అదనం
విమల్ జంక్షన్
కాపువీధి, నెల్లూరు.

తెలుగు మహిళా సదస్సుకు విచ్చేస్తున్న తెలుగుదేశం అధినేత



లక్ష్మీపార్వతి
సమేత
రామునికి
స్వాగతం! సుస్వాగతం!!

తెలుగుదేశం రథసారథులు చంద్రబాబు నాయుడు, డా. వెంకటేశ్వర రావు గార్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, అందరికీ స్వాగతాంజలి లక్షలాదిగా మహిళలు పాల్గొని సభను జయప్రదం చేయప్రార్థన.

సంక్రాంతి శుభాకాంక్షలతో

డేగా నారసింహారెడ్డి, మాజీ నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు.

# చరిత్రకెక్కిన సింహపురి మహిళా, ధరిత్రి దద్ధరిల్లకదంతొక్కుతూ కదలిరా!







సారా నిషేధ మహోద్యమ విజయంతో సాంఘిక విప్లవం సృష్టించి, ప్రపంచ చరిత్రలో చరితార్థ స్థానం సాధించిన సింహపురి మహిళా లోకానికి నీరాజనాలర్పించను, రానున్న తెలుగుదేశం పాలనలో స్త్రీ లోకానికి చేయనున్న సంక్షేమాలన్నిటినీ వివరించను

జనవరి 7 తేది సాయంత్రం ఎసి స్టేడియంలో

## తెలుగు మహిళా విధి విధాన నిర్ణాయక సదస్సు

ఆడపడుచుల ఆరాధ్య దైవం

**శ్రీ నందమూరి తారక రామారావు**

మహిళా లోకాన్ని సమ్మోహన పరిచే

**లక్ష్మీపార్వతి**

యువతకు స్ఫూర్తినిచ్చే

**దగ్గుపాటి వెంకటేశ్వర రావు**

కదలివచ్చే చైతన్య తరంగం

**నారా చంద్రబాబు నాయుడు**

ఇంకెందరో తెలుగు నాయకుల ఆధ్వర్యాన జరగనున్నది. ఈ మహాసదస్సుకు సింహపురి మహిళా లోకం తరలి వచ్చి, మరొక చరిత్రకు నాంది పల్కాలని ఆహ్వానిస్తున్నాను.



- సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి

తెలుగు మహిళా సదస్సు ఆహ్వాన సంఘ అధ్యక్షుడు

జిల్లా తెలుగుదేశం కమిటీ అధ్యక్షుడు

# నెల్లూరు బులెట్టిన్స్
## వీక్షకుడు

### ఎన్టీఆర్

తెలుగుదేశం సర్వాధినేత శ్రీ ఎన్.టి. రామారావు 7 వ తేది వేకువన ఛార్మినార్‌లో దిగుతారు. బొమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇంట్లో బస. అక్కడే బ్రేక్‌ఫాస్ట్, లంచ్, మధ్యాహ్నం ప్రదర్శన. సాయంత్రం సదస్సు : వెళ్లి వెళ్లి రేగానారసింహారెడ్డి గారింట్లో టీ; రాత్రికి రమేష్ విందు; నారాయణాద్రిలో తిరుగు ప్రయాణం.

### వెంకయ్యనాయుడు

అఖిల భారత బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకయ్యనాయుడు 5 తేది నెల్లూరు వచ్చారు; కార్యకర్తల సభలో మాట్లాడారు.

### పెంచలయ్య సదస్సు సంవాదం

జిల్లామంత్రి శ్రీ వసల పెంచలయ్య భోళా మనిషి; మనసులో ఏది దాచుకోలేదు; వుండబట్టలేదు. పత్రికల వారిని పిల్చి భోజనం పెట్టి, తెలుగు మహిళా సదస్సు ఆట్టర్ ఫ్లాప్ కావడం ఖాయమన్నారు. కందిరీగల తుట్టెను కదిలించినట్లయింది ఆ మాట. రమేషరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి వంటి తెలుగువీరులు గయ్‌మని లేచారు. ఆయన తమలపాకుతో కొట్టంటే, వీరు తలుపుచెక్కతో కొట్టారు. పాతపాత కథలన్నీ జ్ఞాపకం చేసి మరీ తూర్పార బట్టారు. ఐదు లక్షల కంటే జనం తగ్గితే ఆత్మహత్య చేసుకుంటానన్నారు రమేష రెడ్డి; 16 ఎకరాల ఏసి స్టేడియంలో ఎకరాకు ఐదువేల మంది లెక్కన క్రిక్కిరిసి నిలబడినా 80 వేలకు మించి పట్టనప్పుడు 5 లక్షల మంది జనం ఎక్కడ నుంచి వస్తారని, సదస్సు తర్వాత రమేషరెడ్డి ఆత్మహత్యకు రెడీగా వుండాలని పెంచలయ్య మళ్లీ తిట్టారు.

అప్పుడీ తిట్ల హరికథ కాలక్షేపం అవసరమా?

### ఆర్యవైశ్య సభ

నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య మహా సమ్మేళన్ 2 తేది ఆర్భాటంగా జరిగింది! ఈ వారం స్థలాభావం - పై వారం వివరాలిస్తాం!

### పత్రి సుబ్బారావుకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ ఇండియా, మెయిల్, దక్కన్ క్రానికల్ పత్రికలలో అరవయ్యేళ్లకు పైబడి విలేఖరిగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ శ్రీ పత్రి సుబ్బారావుకు నవయుగం దశరథరామయ్య 31 తేది సాయంత్రం టౌన్‌హాలు రీడింగు రూంలో అభినందన సభ జరిపించారు. సుబ్బారావు గారి వయస్సు 84 సంవత్సరాలు. అన్నేళ్లు పాత్రికేయుడుగా పనిచేసినా చివరి దశలో తనకంటూ ఏమీ మిగుల్చుకోలేని అమాయకుడు. ఒకప్పుడు జిల్లాలో సంపన్నుల కుటుంబాలలో వారిదొకటిగా వుండేది. అప్పుడు ఓడలు బండ్లుగా మారాయి, అయినా అభిమానం, ఆత్మగౌరవం మాత్రం సుబ్బారావు గారిలో అపారం; సహాయం మర్థించడం మంటే ఏమిటో ఎరుగరు.

నెల్లూరు ట్రంకురోడ్డులోని గాంధీబొమ్మ సుబ్బారావు కృషితో ఏర్పడిందే. ఆయన కొంత కాలం "స్టూటయిటర్" అనే పత్రికను నడిపారు.

సన్మాన సభను శ్రీ ఒమ్మిన సుబ్రహ్మణ్యం అధ్యక్షించారు; మాజీ రోటరీ గవర్నర్ శ్రీ జి.వి. రెడ్డి, డాక్టర్ పి. మధుసూదన శాస్త్రి, మద్దాలి మల్లికార్జున రావు, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి తదితరులు మాట్లాడారు. నవయుగం సోదరులు దశరథ రామయ్య, జీఆర్ కృష్ణమూర్తి కలిసి ఈ సందర్భంగా టౌన్‌లోని సుబ్బారావు స్నేహితుల నుంచి దాదాపు 30 వేల

కొరవ 7 పేజీలో





WITH THE BEST COMPLIMENTS:

- CIRCAR PAPER MILLS, NELLORE
- MODERN STORES, The Mens Wear Shop
- SAINATHAN & CO, Trunk Road
- The Plant Protection Products Pvt. Ltd.
- Nirmala Coffee Works
- Venkatrama Paints Stores, Santhapet
- Venkateswara Agencies
- R.K. Agencies & R.K. Enterprises
- Ramakrishna Electricals, Trunk Road
- Balaji Steels, Opp: R.T.C. Bus Stand
- Kanthi Stores, Chinna Bazaar
- Kwality Surgicals
- L.V. Ramana Reddy & Co.,
- S.V. Ramana Reddy & Co.,
- General Radio & Co, Trunk Road

- Gundala Subba Reddy & Sons., Chinna Bazaar
- R.R. Naidu Fashion Hall, Trunk Road
- Babu & Babu Video, Nellore
- Supriya Hotel, Madras
- Narthaki Theatre
- Srinivasa Mahal, NELLORE
- Anitha Theatre
- Sri Vijayalakshmi Theatre
- Kalyani Films, NELLORE
- Balaji Steels Group, NELLORE
- Magunta Aqua Farms, NELLORE
- Siraga Aqua Farms
- Kwality Ice Creams
- Choice Old Storage, NELLORE
- Choice Chappals, V.R.C. Centre

- D.S. Automobiles
- Industrial Engineers, NELLORE
- Airomatic Air Products, Tada
- Kokila Bar & Restaurant
- Surya Bar & Restaurant
- Anurag Hotel
- Hotel Shivam
- DEEKAY Agencies
- Reddy & Reddy
- C & B Builders, Dargamitta
- P.R.R. & Company
- Sri Vijayalakshmi Constructions
- Prashanthi Clinic
- Uma Nursing Home
- Sindhura Nursing Home
- Dr. Jayaprakash
- Ashwini Laboratory
- Raji Artist
- Sushma Beauty Parlour

- J.V. Reddy Finance
- Nellore Finance, NELLORE
- Sree Sarees, Dargamitta
- Krishna Clinic, Dr. Sreedhar
- Dr. Janardhan
- Dr. Y.N. Reddy
- Dr. Raveendra Reddy
- B.V. Ramana Reddy (Advocate)
- M. Raveendra Reddy (Advocate)
- Kondur Sesha Reddy (Advocate)
- Nagareddy Srinivasula Reddy (Advocate)
- M. Subrahmanyam (Advocate)
- Dr. Subrahmanyam, Brindavanam
- Dr. Sudhakar
- Dr. C.R. Reddy
- Dr. Hebbar

- Dr. Madhusudhana Sastry
- Dr. Shekar
- Dr. Sudhakar
- Dr. Radhakrishna (Nagarjuna Rao)
- Balaji Ice Factory
- Nagarjuna Real Estates
- Pardha Group of Companies
- Standard Aqua Feed
- Bezawada Lathe Works
- L.M.L. Scooter Ltd.,
- Dr. Raveendra Reddy (ENT)
- Dr. Ramakrishna Reddy (Pediatrician)
- Dr. Sreedhar (Madhu Brothers)
- Dr. Manjula,
- J.K. Reddy, Contractor, NELLORE
- Harwins Constructions Pvt. Ltd.,
- Modern School

## చిత్రసమీక్ష

(9 పేజీ కొరవ)

ఈ చిత్రం. మగాడిని మనిషిగా మసలుకోమని ప్రబోధిస్తుంది ఈ చిత్రం. ఆడవారికి ఆత్మస్థైర్యం కలిగిస్తుంది.

''దామిని'' అనే హిందీ చిత్ర కథా ఆధారంగా ''ఊర్మిళ'' చిత్రం నిర్మించారు భరద్వాజ. ఆడవారి బ్రతుకుల్లో అడుగడుగునా ఎదిరించే అకృత్యాలను, వారి అడుగుజాడల పొడవునా కనిపించే అత్యాచార ప్రవాహాలను ఆపేందుకు మంచి ప్రయత్నం చేశారు భరద్వాజ. భవితను తలచుకొని తల్లడిల్లుతున్న ఆడవారిలో అకనైనా కొత్త శ్వాస, కొత్త ఆశ వెల్లివిరియాలని విశ్వసించారు. వారి జీవితాల్లో శాంతి ప్రభాత విపంచికలు స్వేచ్ఛగా, స్వచ్ఛంగా పల్లవించాలని ఆశీర్వదించారు.

ఊర్మిళగా మాలాశ్రీ గొప్పగా నటించింది. ప్లీడరు పాత్ర చిన్నదే అయినా చైతన్యవంతమైంది. ప్లీడరు తన వృత్తిని మానేసి అన్యాయాన్ని ఎదిరించేందుకు నడుం బిగిస్తాడు. సుమన్ ఈ చిన్న పాత్రలో పెద్దగా కనిపించారు. తనికెళ్ల భరణి ఊర్మిళ మామగా భారతంలో శకుని పాత్రను గుర్తు చేశారు. బ్రహ్మానందం, బాబూమోహన్ హాస్యం పరవాలేదు. తనికెళ్ల మాటలు, భువనచంద్ర పాటలు బాగున్నాయి. విద్యాసాగర్ సంగీతం శ్రావ్యంగా వుంది. శరత్ కెమెరా రమణీయం.

## సినిమా

(9 పేజీ కొరవ)

మల్లెమాల పాటలు ఎంతో గొప్పగా వున్నాయని అంటున్నారు. 'అమ్మోరు'గా రమ్యకృష్ణ నటిస్తున్న ఈ చిత్రంలో సురేష్, సౌందర్య నాయకా నాయికలు. సంగీతం:చక్రవర్తి, మాటలు:సత్యానంద్, ఛాయ:విజయ్, దర్శకత్వం: కోడి రామకృష్ణ ఫిబ్రవరిలో పాచ్ వర్క్‌తో ఈ చిత్రం ప్రధాన చిత్రం షూటింగ్ పూర్తవుతుంది.

### టి.సుబ్బరామిరెడ్డి ''స్వామి వివేకానంద''

జాతీయ స్థాయిలో 'భగవద్గీత' చిత్రంతో తెలుగు వారికి కీర్తి తెచ్చిన కళాబంధు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి 'స్వామి వివేకానంద' చిత్రం భారతజాతికి అంతర్జాతీయ ఖ్యాతి తేగలదు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి ప్రభృతుల శుభాకాంక్షలతో జి.వి.అయ్యర్ దర్శకత్వం వహించే పై బహుభాషా చిత్రానికి హైదరాబాదులో ప్రారంభోత్సవం జరిగింది. ''మానవాళికి ఆ మహనీయుడు అందించిన సందేశం; హైందవ మతానికి చేసిన సేవ- సామాన్య మానవుడికి భావితరాలకు విశదీకరించడానికి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాను'' అన్నారు సుబ్బరామిరెడ్డి.

### ఎందుకు ప్రెస్‌మీట్లు, స్టేట్‌మెంట్లు

జానూ, అక్కినేని తొలిసారిగా కలిసి నటించే ''మెకానిక్ అల్లుడు'' బ్రహ్మాండం బద్దలు చేస్తుందని చిరంజీవి చెప్పారు. తుస్సుమంది. విజయశాంతికి 1993లో ఇది తొలి అపజయం. ''నిప్పురవ్వ'' తన ఇమేజ్‌ని పెంచే చిత్రమని బాలకృష్ణ సినీ వారపత్రికల వారికి చెప్పారు. కాని ఆ చిత్రంతోపాటు, విడుదలైన ''బంగారు బుల్లోడు'' బాగా ఆడింది. 50 ఏళ్ల సుదీర్ఘ నటనా జీవితం కల్గిన ఎ.ఎన్.ఆర్. నటించిన మూడు చిత్రాలూ పరాజయం పొందాయి. నేను కథ విషయంలో ఎంతో జాగ్రత్త వహిస్తాను అని ప్రతి షెడ్యూల్‌కూ ప్రెస్ మీట్స్ పెట్టి కబుర్లు చెప్పే మోహనబాబు చిత్రాలలో ''మేజర్ చంద్రకాంత్'' హిట్ కాగా ''చిట్టెమ్మ మొగుడు, రౌడీ మొగుడు, కుంతీపుత్రుడు'' చిత్రాలను ప్రేక్షకులు తిరస్కరించారు. ఎన్.టి.ఆర్. తన ప్రతిష్టాత్మక చిత్రమని పాత్రికేయులకు చెప్పిన ''శ్రీనాథ కవిసార్వభౌమ'' నిరాశను మిగిల్చినా, మరో చిత్రం ''మేజర్ చంద్రకాంత్'' హిట్ అయింది. ఈ చిత్రం శతదినోత్సవ సందర్భంలోనే ఆయన లక్ష్మీపార్వతిని ద్వితీయ వివాహం చేసుకోబోతున్నట్లు ప్రకటించిన విషయం అందరికీ తెలుసు. ఎంతో ఆర్భాటంగా ప్రెస్‌మీట్లు ఏర్పాటుచేసి, ఏటా నాలుగయిదు చిత్రాలు తీస్తామని ప్రగల్భాలు పల్కిన చాలామంది కొత్త నిర్మాతలు అడ్రసు లేకుండా పోయారు. ఇలా ఎంతకాలం పాఠకులను, ప్రేక్షకులను మభ్య పెడతారో, ఇలాంటి రాతలను సినిమా విలేకరులు మరెంతకాలం రాస్తారో!

## 50 ఏళ్ళ క్రితం

3 పేజీ కొరవ

ఎరగదన్నారు చూచారా'' అని ఒక పార్టీ బైలుదేరి వేదాంతాచారి గారి భాషతో చేతులు గలిపి కమిటీని తూర్పార బట్టారు. అదే కమిటీ యీ సంవత్సరం ''మనకెందుకురా యీ యుపవాదం ఆ రాజా గారితో స్నేహం కలిపైనా ఆ కాలేజిని కొంచం బైటకు లాగుదమాని వేదాంతాచారి గారి మెట్లు ఎక్కటప్పటికి, ''చూచారా ఆత్మగౌరవానికి భంగకరంగా రాజాగారితో కలిసి పోతున్నారు మీరా చూడండి! మీరా చూడండి!'' అని అఘాయిత్యం చేస్తున్నారు. ఇంతా యీ పార్టీ కథ చూడబోతే ఇప్పుడుంటే మెంబర్లను దోడేదు బిళ్ల గట్టి ఉదరదరిమితే ఆ గూట్లో తాము దూరవచ్చుననే పదవీ వ్యామోహం కంటె నాకేమీ యిందులో సత్యం గోచరించలేదు. కాబట్టి పబ్లిక్, యీ తిటబట్టిన స్వార్థపరులతో గూడా మనం పరుగెత్తకుండా ప్రతివారు తమతమ కంటితోచూచి, చెవితో విని, వ్యవహరించమని నా సలహా-

### పాత విద్యార్థి సంఘ సమావేశం

మన విలేకరి 2 తేదిన జరిగిన తంతును గూర్చి పంచాంగ శ్రవణం చేస్తున్నాడు అదేమిటో ఓపిగ్గా వినండి-

పాత విద్యార్థి సంఘ వార్షిక సమావేశం 2 తేది ఉ. ప్రారంభమైంది. డిస్ట్రిక్టు మున్సిఫ్ ''ఎన్నికలు జరుపరాదు - సంఘ చట్టాన్ని మార్చరాదు'' అని యిచ్చిన నిషేధాజ్ఞను సాకుతీసుకొని విద్యార్థి సంఘ కార్యదర్శులు సభ లేదన్నారు. నిషేధించిన విషయాలు గాక యితర అంశాలు చర్చించను సభ జరుపవలసి వదని వచ్చిన సభ్యులు కోరగా కార్యదర్శులు ఛుత్ పొమ్మని యికటాయించారు.

తర్వాత అక్కడ హాజరైన 300 మంది పాత విద్యార్థులు హాలిక నామధేయున్న మరుపూరు కోదండ రామరెడ్డి గారి అధ్యక్షత క్రింద సమావేశమై కళాశాలను వెంటనే ఫస్టు గ్రేడు చేయుటకు కార్యసంఘం తీవ్రకృషి చేయాలనీ జూలై నెలలోనే బి.ఏ., క్లాసు ప్రారంభం కావాలనే మొదలయిన కొన్ని తీర్మానాలు చేశారు.

సభ జరుపము అని యికటాయించిన ఆ కార్యదర్శులే ఆ సాయంత్రం మళ్లీ బహిరంగసభ జరిపినారు. ఆ సభలో 40 మంది మాత్రమే పాల్గొన్నారు.

- మన విలేకరి


టెలిఫోన్ నంబర్లు
మార్పు
నా టెలిఫోన్ నంబరు
23668 నుండి
27138 కు
మారింది. గమనించ ప్రార్థన
పి.వి. రమణారెడ్డి
అడ్వొకేట్,
కస్తూరిదేవి నగర్,
నెల్లూరు - 524 001.



సుస్వాగతం



7.1.94 తేదీ నెల్లూరులో జరుగనున్న
తెలుగు మహిళా సదస్సును అలరిస్తున్న
డా. ఎన్.టి. రామారావు - లక్ష్మీపార్వతి
డి. వెంకటేశ్వరరావు
గారలకు హృదయపూర్వక స్వాగతం
గున్నంరెడ్డి హరిరెడ్డి
జిల్లా తెలుగుయువత కార్యదర్శి





డాక్టర్ N.T. రామారావు
శ్రీమతి లక్ష్మి పార్వతి గార్లకు
హృదయపూర్వక స్వాగతం
-రావిమోహన్ చౌదరి
జిల్లా తెలుగుదేశం మాజీ కార్యదర్శి



నేడు నెల్లూరులో చారిత్రాత్మకంగా
జరుగుతున్న
తెలుగు మహిళా సదస్సుకు
విచ్చేస్తున్న



## మద్రాసు ప్రభావం

(4 పేజీ కొరవ)

పేర్కొన్నారు. చెన్నపురిలో నివసించిన నెల్లూరీయులైన కొందరు ప్రాతఃస్మరణీయుల చరిత్రలను గూర్చి శ్రీ పురుషోత్తంగారు వివరించగా, వర్తమాన తరంగిణికి చెన్నపట్నంతో వుండిన సంబంధాలను తెల్పి, ఆత్మకూరు నుంచి మాచిరాజు సోమయ్య వ్రాసిన లేఖను శ్రీ గోపాలకృష్ణగారు పొందించారు. కావలి వెంకటస్వామి క్రీ.శ. 1828 లో పొందుపరచిన చెన్నపురి దృక్కోణపు నెల్లూరు వివరాలను కూడ బంగోరె వెలికి పట్టగా, మదరాసు పాలనా కాలంలో నెల్లూరు సీమలో సంభవించిన కొన్ని కరువుకాటకాలను నేను విశ్లేషించాను. తరువాత 1980, 1990. సం.లలో వెలువడిన 'జమీన్‌రైతు' స్వర్ణోత్సవ, వజ్రోత్సవ సంచికలలో కూడా నెల్లూరి చారిత్రకార్థికాంశాలు కొన్ని చోటుచేసుకొన్నను, చెన్నపురిలో గుబాళించే నెల్లూరి సంస్కృతి స్వభావాలను గూర్చి ప్రత్యక్షంగా ఎవరూ వ్రాయలేదు.

ప్రాచీనంగా నెల్లూరుతోటి సన్నిహిత సాంఘిక రాజకీయార్థిక వ్యవస్థను కల్గియున్న కర్ణాటక ప్రాంతాల్లో చెంగల్పట్టు- చెన్నపురి పరిసరాలు ముఖ్యమైనవి. విశాల దృక్పథంతోటి పరిశీలిస్తే ఈ కర్ణాటక ప్రాంతీయుల చారిత్రకమైన రాజకీయార్థిక స్థితిగతులలో చాలా పోలికలు కన్పిస్తాయి. ఉత్తర- దక్షిణ పినాకినీలు బెంగుళూరు సమీపంలోని కొండలలో మధ్యవించి, ఉత్తర దక్షిణాలుగా కొండలను చీలిన తర్వాత పూర్వదిశగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నాయి. ఈ రెండు నదుల నడుమ ప్రదేశం చాల ప్రాచీనమైనది. వీనాడు మొదలైన అనేక ప్రాచీన సమష్టి పరిపాలిత ప్రాంతాలిపుడు అనేక రూపాలలో విభజింపబడి, నెల్లూరు, చిత్తూరు, చెంగల్పట్టు, చెన్నపురి జిల్లాలలో అంతర్భాగాలైనాయి. 'మదరాసు - తెలుగు నగరము' అనే గ్రంథాన్ని 1953 లో ప్రకటించిన శ్రీ సోమసుందర రావు ఈ నగరం తెలుగు వారి వెలుగేనని నిరూపించడంతో చెన్నపురిలోని నెల్లూరీయుల పోకడలు బాగా వెలుగులోనికి వచ్చాయి. చెన్నపుర పూర్వ చరిత్రను విశ్లేషించిన శ్రీనివాసాచారి (1939), పెన్నీ ఫ్రాంకు (1900), త్రివల్యను జాన్ టాల్బాయి వీలరు (1862), చార్లెస్ లాజన్ (1905), చెన్నన 1938), పాక్లీలవు (1913), విల్లియమ్ ఫోస్టర్ (1902), రాఘవన్ (1958), రామస్వామి (1977), దాద్వేలు (1926), దిగ్బయి (1878), అర్బుతనాటు (1881) తదితరులందరూ చెన్ననగరంలో నెల్లూరీయుల ఆధిక్యతను ఆ నగర నిర్మాణంలో వీరి పాత్రను ప్రత్యక్షంగానో లేక పరోక్షంగానో పేర్కొన్నారు.

చెన్నపురి నగర జనాభాలో ఆ సంస్కృతిలో కూడా తమిళుల తర్వాత ఈనాటికీ తెలుగువారిదే ఆధిక్యత అని చెప్పడానికి ఎటువంటి నిర్దిష్ట గణాంకాల అవసరం లేదు. తెలుగు ప్రాంతాలనుంచి వలసవచ్చిన చెన్నపురీయులలో ఏయే జిల్లాలు, తాలూకాలనుంచి ఎంతెంతమంది ఏయే సంవత్సరాలలో వచ్చారు. వారిలో ఎంతమంది ఈ నగరంలో స్థిరనివాసులైనారు. ఏయే పనులలో కుదురుకున్నారు? ఈ స్థిర నివాసులలో నెల్లూరు మండలం జన్మస్థానంగా వుండినవారెందరు? చెన్నపురి చరిత్రలో వీరి సంస్కృతీ సంపదల ప్రభావమెటువంటిది? ఈ ప్రశ్నలకు ప్రత్యక్ష సమాధానాలు ఖచ్చితంగా చెప్పాలంటే మాత్రం స్పష్టమైన వివరాలు, గణాంకాలు అవసరం. గతచిన మూడున్నర శతాబ్దాల చెన్నపురి చరిత్రను తిరగవేస్తే కొన్ని సంవత్సరాలు లేక దశాబ్దాలకు మాత్రమే పరిమితమైన అసంపూర్ణ వివరాలు, గణాంకాలు కొన్ని లభిస్తున్నాయి. ఇందులో భిన్నాంశమైనది చెన్నపురిలోని నెల్లూరీయులు-నెల్లూరీయత. ఇట్టి సూక్ష్మాంశాలను గూర్చి ప్రత్యక్ష ప్రకటిత వివరాలు, అందులోను అధికారికమైన ప్రకటితాలు చాలా పరిమితం. అందులోను అధికారికమైన ప్రకటితాలు చాలా పరిమితం; అందులో గణాంకాలు చాలా స్వల్పం. వీటిలో నాకు లభించినవి కించిన్మాత్రమే.

ప్రత్యక్షాధికారిక ప్రకటనలలో మనకవసరమైన విషయాలు స్వల్పమైనంత మాత్రంచేత, మనం విశ్లేషించవలసిన అంశాన్ని నిరాశచేత విడువలేము. స్వచ్ఛంద ప్రకటనలు, కవులు-పండితుల అతిభాషణాలు, న్యాయస్థానాలు తదితర చోట్లలో తత్సంబంధితులు చేసిన సందర్భోచిత ఉటంకాలు, పరిశోధకుల వ్రాతలు మొదలగు వాటిని పరిశీలించినపుడు మనకు కావలసిన అంశాలు కొన్ని వెలికివస్తాయి. 1958 మొదలుకొని ఇప్పటిదాకా చెన్నపురితోటి నాకున్న పరిచయాలను చేర్చి మిళితంగా చెన్నపురిలో నెల్లూరీయుల సంస్కృతి అనే శీర్షిక క్రింద కొంత చర్చను కొనసాగించ యత్నించితిని. చదువరుల సౌకర్యార్థమై నిశిత పరిశీలనాధోరణిని, అనేక పట్టికలను తత్సంబంధిత వ్యాఖ్యాంతపు నిబంధనల (Foot Notes)ను కొంతవరకు సడలించడమైనది.

(కొరవ పై వారం)


# ధూప్‌సాగర్
## మహిళా షోరూమ్

కాపువీధి, నెల్లూరు. ఫోన్: 28095

మా వద్ద

* మైసూర్ క్రేప్ * పెరియపాళెం
* అశ్వని * చందేరి సిల్క్
* ప్రింటెడ్ సిల్క్ * కోరా సిల్క్
* శ్రీమతి సిల్క్ * మణిపూర్ సిల్క్
* బెంగాలి సిల్క్ * పేపర్ సిల్క్

వారి STARLITE SHIFFON SAREES

న్యూ స్టాక్ వచ్చియున్నవి.

పంజాబి సెట్స్ న్యూ మోడల్స్ లభించును.

అన్ని బ్యాంకుల క్రెడిట్ కార్డులు అనుమతించబడును.

Aditya Ads.



కలలోనైనా మెళకువనైనా కనిపించే నా ఆరాధ్య దైవం

# నందమూరి తారక రామారావు



నా శరీరంలో ఏ అణువును మీటినా

అభిమానంగా పలికేది - ఎన్‌టిఆర్ అనే మధుర నాదమే!

త్రేతాయుగం రాముడికి హనుమంతుడిలాగా

కలియుగపు రాముడికి అభినవ హనుమంతుడుగా

భక్తి ప్రపత్తులతో పల్కుతున్నాను స్వాగతం!

నెల్లూరుకు మొట్టమొదటిసారిగా లక్ష్మీపార్వతి సమేతంగా

7 తేది నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జరుగు

మహిళా సదస్సుకు విచ్చేస్తున్న సందర్భంలో

తెలుగుదేశం పార్టీని తమ భుజస్కందాలపై మోస్తున్న

నారా చంద్రబాబు నాయుడు

డా. దగ్గుపాటి వెంకటేశ్వర రావులు

ఇతర నాయకులు, ఎన్‌టిఆర్ అభిమానులకు నా స్వాగతాంజలి



ఆజన్మాంతం ఎన్టీఆర్ అభిమాని

తాళ్ళపాక రమేష్ రెడ్డి

మాజీ మున్సిపల్ ఛైర్మెన్ - నెల్లూరు

